

## నిమ్మ పంటల సాగుపై అవగాహన

**ప్రజాశక్తి -పొదలకూరు** : నిమ్మ పంట సాగుపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు నిమ్మ పంటలో వచ్చే చీడ పీడలు గురించి అవగాహన సదస్సును ఉద్యాన శాఖ అధ్వర్యంలో ఎర్పాటు చేశారు. చీని నిమ్మ పరిశోధన కేంద్రం తిరుపతి వారు ముద్రించిన నిమ్మ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పుస్తకాన్ని లెమన్ ట్రేడర్స్‌కు, గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేశారు. సుబ్బారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి, ఆనంద్, ఉద్యాన అధికారి పొదలకూరు, నవీన్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి ఉన్నారు.

# టిడిపి వైపు మానుగుంట, వంటేరు చూపు..?

రాజకీయ పరిస్థితులు రోజు రోజుకు వేగంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో సీనియర్ నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం అడుగులేస్తున్నారు. సీనియర్ రాజకీయ వేత్తలను ఆయా రాజకీయ పార్టీలు పక్కన పెడుతున్నాయి. కందుకూరులో బలమైన నేతగా పేరున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి వైసిపి అధిష్టానం పక్కన పెట్టిన విషయం తెలిసిందే. మనస్థాపం చెందిన ఆయన టిడిపి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయనను ఆహ్వానించినట్లు సమాచారం. కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి వేమిరెడ్డి వెంట నడి చేసుందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కోవూరు టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపి నేతలు కొందరు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలుస్తోంది. వేమిరెడ్డి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని సమాచారం. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావుకు వైసిపి నేతలు ఆహ్వానం పలుకుతున్నట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి..

### కోవూరు నుంచి 'వేమిరెడ్డి 'ప్రశాంతిరెడ్డి' - వైసిపి నేతలకు టచ్‌లో 'బొల్లినేని'

వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి


మానుగుంట మహీధర్‌రెడ్డి

వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

బొల్లినేని రామారావు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :** సింహపురి రాజకీయం ఎప్పుడు రాష్ట్రంలో ప్రత్యేకమే. ఆరు నెలల కిందట అధికార వైసిపికి ముగ్గురు ఎంఎల్ఎలు రాజీనామా చేసి ఉత్కంఠ రేపారు. ఇటీవల ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. మార్చి2 చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్నారు. ఇంతటితో ఆగకుండా వైసిపి నేతలకు తన సత్తా ఏమిటో చూపించాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా వైసిపి నుంచి భారీ స్థాయిలో నేతలు, కార్యకర్తలను ఆయన వెంట తీసుకెళుతున్నారు. అందుకు సంబందించి ఏర్పాట్లు సాగుతున్నాయి. కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి సీనియర్ రాజకీయ నాయకులు, అక్కడ తనకంటూ ప్రత్యేక బలం ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను తీవ్రంగా అవమానించారని ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి సంబందం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడంతో ఆయనతోపాటు, ఆయన అనుచరులు గుర్రుగా ఉన్నారు. ఇటీవల ఒంగోలులో జరిగిన సిఎం సభను, నెల్లూరులో జరిగిన విజయసాయిరెడ్డి సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి నేతలు కొందరు ఆయనను పార్టీలోకి ఆహ్వానిం చినట్లు తెలిసింది. ఎంపిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన బలాన్ని పెంచుకోడానికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. మహీ ధర్‌రెడ్డిని టిడిపిలోకి రావాలని పిలిచినట్లు ప్రచారం సాగుతోంది. కందుకూరు టిడిపి టికెట్ ఆయనకు కేటాయిం చాలని చంద్రబాబునాయుడు వద్ద పంచాయతీ జరిగినట్లు తెలుస్తోంది. వైసిపి నేతలు మహీధర్‌రెడ్డి పట్టించుకోకపోవడంతో ఆయన మౌనంగా ఉన్నారు. ఆయన వేమిరెడ్డి వెంట నడిచే అవకాశాలున్నట్లు టిడిపి నేతలంటున్నారు. ఆయన నిర్ణయం మాత్రం ఇంకా స్పష్టం చేసినట్లు లేదు. కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కొద్ది రోజులు వైసిపి టికెట్ తనకేనని హంగామా చేశారు. సిఎం తనకు హామీ ఇచ్చారని ప్రచారం చేసుకున్నారు. తరువాత వైసిపి నేతలు పట్టించు కోకపోవడంతో టిడిపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయనను టిడిపిలోకి తీసుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

**కోవూరు నుంచి 'వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి'..**

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలీదు. నిరంతరం రాజకీయాలు మారుతుంటాయి. వైసిపికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తో పాటు ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి తన అధికారిక పదవికి రాజీనామా చేశారు. ఎంపిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి మంచి మెజార్టీ సాధించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కోవూరు నియోజకవర్గం నుంచి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి గత కొంత కాలంగా ప్రచారం చేసు కుంటున్నారు. చంద్రబాబునాయుడు చేయించిన సర్వేల్లో దినేష్‌రెడ్డికి సానుకూలంగా రిపోర్టు రాలేదని తెలిసింది. మాజీ మంత్రి, సీనియర్ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వైసిపి నుంచి పోటీచేస్తుం డడంతో అక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దిం పాలని టిడిపి భావిస్తుంది. సుమంత్‌రెడ్డి పేరును పరిశీలించారు. అది అలా ఉండగా ప్రశాంతిరెడ్డి అభ్యర్థిగా ఉంటే విజయం సాధించొచ్చునని టిడిపిలోకి కొందరు నేతలు అధినేత దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. వేమిరెడ్డిపై పోటీచేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ కోసం చూస్తున్నట్లు తెలుస్తోంది.

**వైసిపి టచ్‌లో 'బొల్లినేని'..!**

ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామరావు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై గుర్రుగా ఉన్నారు. తనకు టికెట్ కేటాయించకపోవడంతో ఆయన అనుచరులు కాకర్ల సురేష్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. బొల్లినేనికే టికెట్ ఇవ్వాలని రెండు, మూడు రోజుల నుంచి చంద్రబాబుకు ఆ ప్రాంత నేతలు లేఖలు రాస్తు న్నారు. అక్కడ నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆయన మౌనంగా ఉంటున్నారు. సురేష్ మాత్రం అందరు నేతలను కలుసుకొని మద్దతు కోరుతున్నారు. టిడిపి టికెట్ నిరాకరిం చడంతో ఎంపి బీద మస్తాన్‌రావు ఆయనతో మాట్లాడినట్లు తెలిసింది. వైసిపిలోకి రావాలని, పార్టీ సముచిత స్థానం ఇస్తుందని చెప్పారని సమాచారం. టికెట్ ఇవ్వకపోయినా పార్టీ అధికారంలోకి వస్తే మంచి అవకాశం ఇస్తుందని వైసిపి నేతలు ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి..

మాట్లాడుతున్న సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య

## 'జగనన్న ఆరోగ్య సురక్ష'

**ప్రజాశక్తి-కందుకూరు** : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం వంటిదని కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం కొండి కందుకూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ 2 కార్యక్రమం ఆయన అధ్యక్షతన , ఎంపిడిఒ ప్రమీల రాణి ఆధ్వర్యంలో జరిగింది. సర్పంచి బ్రహ్మయ్య మాట్లాడుతూ దీర్ఘకాలిక, అనారోగ్యంతో బాధపడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్ళలేని రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే, స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి దక్కుతుం దన్నారు. ఎంపిడిఒ ప్రమీల రాణి మాట్లాడారు. ఇఒ (పిఆర్ అండ్‌ఆర్ డి) చంద్రసేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రషీద్ , స్వప్న , రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది క్యాంపుకు హాజరైన డాక్టర్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణ కుమారి,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్,ఆప్తమాలజిస్ట్ మురళీకష్ణ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## దుకాణదారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ప్రజాశక్తి - రాపూరు** :కార్మిక చట్టము ప్రకారం దుకాణదారులు ఈ నెల 29వ తేదీలోపు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు పొందలని సహాయ కార్మిక అధికారి శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ఉన్నవారు రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్స్, రెన్యువల్స్‌ను సింగిల్ విండో విధానంలో సచి వాలయాలు, 'మీసేవ లేదా యజమాని నేరుగా ఆన్ లైన్ విధానంలో మీ సేవ వెబ్ సైట్ లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని లైసెన్స్ పొందాలన్నారు.

# 2న విపిఆర్ టిడిపిలో చేరుతున్నారు..!

### జిల్లాలో వైసిపి ఖాళీ అవుతుంది : కోటంరెడ్డి

చంద్రబాబునాయుడు సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** :ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మార్చి 2న టిడిపిలో చేరుతున్నారని, జిల్లాలో వైసిపి ఖాళీ అవుతుందని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విపిఆర్ కన్వేషన్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2 వతేదీ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నెల్లూరు వస్తున్నారని, మధ్యాహ్నం 2 గంటలకు విపిఆర్ కన్వేషన్ సెంటర్‌లో జరిగే సభలో వేమిరెడ్డి దంపతులతోపాటు, అనేక మంది నేతలు టిడిపిలో చేరుతున్నారన్నారు. పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ఈ సభకు రావాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌యాదవ్‌తోపాటు కార్పొరేటర్లు వస్తున్నారని, జిల్లా వ్యాపితంగా ఎంపిపిలు, జెడ్‌పిటిసి నేతలు పెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు. రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని గురువారం మరో సీనియర్ నేత తెలుగుదేశం పార్టీలో చేరుతారన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీని వాసులురెడ్డి, గిరిధర్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

**చరిత్రలో చెప్పుకునేలా మెజారిటీ సాధిస్తా..**

వైసిపీ సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నట్లు నెల్లూరు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కోడూరు కమలాకర్ రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చరిత్ర చూడని విధంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ సాధిస్తానని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు.

# వైసిపికి కోడూరు కమలాకర్‌రెడ్డి రాజీనామా

**-విపిఆర్ పార్టీ నుంచి వెళ్లిపోవడం బాధ కలిగించింది**

**-విపిఆర్, కోటంరెడ్డి గెలుపు కోసం కృషి**

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** :వైఎస్ఆర్ పార్టీకి ఆ పార్టీ సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని ఆయన నివాసంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడటం తనకు ఎంతో బాధ కలిగించిందన్నారు. విపిఆర్ తనకు ఎంతో ఆత్మీయుడన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన నమూనా ఆలయాన్ని నెల్లూరులో ఏర్పాటు చేసి రెండుసార్లు పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేశారని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 250 గ్రామాల్లో సురక్షితమైన తాగునీటిని వీపీఆర్ అందించారని ప్రశంసించారు. వీపీఆర్ వైసిపి నుంచి బయటకు వెళ్లిపోయి రాజీనామా చేస్తున్నారని, తాను కూడా పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. మార్చి 2న చంద్రబాబు నాయుడు నెల్లూరు రానున్న సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులతో పాటు తాను కూడా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని తెలిపారు. నెల్లూరు ఎంపిగా పోటీ చేయబోయే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం కషి చేస్తానని ప్రకటించారు.

## వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజాశక్తి -కందుకూరు :** పట్టణంలోని 2వ వార్డులో ఒంగోలు చైతన్య కార్డియాక్ సెంటర్ , స్మార్ట్ విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్ నిర్వాహకులు వైఎల్ నారాయణ, సహజా నందం, సిబ్బందిని నాగేశ్వరరావు అభినందించారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కాలనీ వాసులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ ఉన్నారు.

## కందుకూరు అభివృద్ధికి ప్రణాళికలు : ఇంటూరి

**ప్రజాశక్తి-కందుకూరు :** వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి తన వద్ద పక్కా ప్రణాళిక ఉందని, రానున్న తెలుగుదేశం – జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే దాన్ని అమలు చేస్తామని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని రెండో వార్డు జనార్ధన కాలనీలో మంగళ వారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నాగేశ్వరరావు నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజ కవర్గం నుంచి ప్రతి ఏటా వేల కుటుంబాలు, ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నాయని, స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లేక ఈ పరిస్థితి వచ్చిందన్నారు. బేల్దారి పనుల కోసం హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు కుటుంబాలతో సహా వలస వెళ్తున్నారని తెలిపారు. రాబోయే కొత్త ప్రభుత్వంలో కందుకూరు ప్రాంతంలో భారీ ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నట్లు నాగేశ్వరరావు వివరించారు.

## 29న కలశ ప్రతిష్ట

**ప్రజాశక్తి-కందుకూరు :** శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానంలో ఈనెల 29న ఉదయం 11 గంటల నుంచి 12 గంటలలోపు నూతనంగా నిర్మించిన రాజగోపురము కలశ ప్రతిష్ట, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి బైరాగి చౌదరి, ఆలయ కమిటీ ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం తెలిపారు. ఆలయ అర్చకులు కందు కూరు శ్రీనివాస దీక్షితులు, వెంకట అనంత దీక్షితులు, అనిల్ కుమార్ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ జనార్ధన స్వామి వారిని, ప్రసన్నాంజనేయ స్వామి వారిని కన్నుల పండగ గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్వామి వారి సేవకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులతో వైసిపి బంతాట : ఇంటూరి

**ప్రజాశక్తి-కందుకూరు** :రాష్ట్రంలో అధికార వైసిపి నేతలు, క్రీడాకారుల భవిష్యత్తుతో ఆటలా డుకుంటుందని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రంజి కెప్టెన్సీగా పనిచేసిన హనుమ విహారి విషయంలో వైసిపి నేతల చర్యలను ఖండించారు. ఓ వైసిపి నేత కుమారుడిని మందలించాడన్న కారణంతో హనుమ విహారిని కెప్టెన్సీ బాధ్యతలు నుంచి వైదొలిగేలా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఒత్తిడి చేసిందన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు సంపూర్ణ మధ్యపాననిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మాట తప్పి మద్యం రేట్లను మూడు రెట్లు పెంచాలని నాగేశ్వరరావు అన్నారు. నాసిరికం మద్యం అమ్మి వాటి ద్వారా ఈ 56 నెలల పాలనలో సుమారు రెండు లక్షల కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ లో పోగుచేశారని ఆరోపిం చారు. నాసిరకం మద్యం పోవాలన్నా, మహిళల మాంగల్యాలు నిలబడాలన్నా... జగన్ పోవాలి, చంద్రన్న రావాలి అని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### తాగునీటి పథకం నిర్వీర్యం : టిడిపి

**ప్రజాశక్తి -పొదలకూరు**

నెల్లూరు నగరంతోపాటు రూరల్ ప్రజలకు తాగునీటిని అందించే బృహత్తరమైన తాగునీటి పథకాన్ని వైసిపి నాయకులు నాశనం చేశారని నెల్లూరు తెలుగు యువత నేతలు ఆరోపించారు. మంగళవారం చలో మహమ్మదాపురం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొదలకూరు మండలం మహమ్మదాపురంలోని పంప్ హౌస్ దగ్గరికి చేరుకొని నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా తాగు నీటిని అందించేందుకు టిడిపి హయాంలో అప్పటి మంత్రి నారాయణ పథకం ఏర్పాటు చేశారన్నారు. రూ. 70 వేల కుటుంబాలకు రెండున్నర లక్షల మందికి దాహార్తిని తీర్చేందుకు ఈ పథకాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే ఈ పథకాన్ని వైకాపా నేతలు పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని నెల్లూరు నగర ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

## మొక్కుబడిగా సామాజిక తనిఖీ

**ప్రజాశక్తి -వలేటివారిపాలెం :**ఉపాధి పనులపై జరిగిన సామాజిక తనిఖీ మొక్కుబడిగా సాగింది. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళ వారం జరిగిన ఈ తనిఖీలో మండలంలో 2022–23 ఏడాదిలో 21 గ్రామ పంచాయతీల్లో సుమారు రూ. 9 కోట్లతో చేపట్టిన పనులపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి మంగళవారం ప్రజా వేదికలో వెల్లడించారు. పంచా యతీలుగా డిఆర్‌సిలు వెల్లడించిన వివ రాలను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌తో పలువురు అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి మినహ మిగిలిన ఎంపిటిసిలు, సర్పంచులు, తది తర ప్రజాప్రతినిధులు ఎవ్వరూ హాజరు కాలేదు. ఆయా గ్రామాల్లో నగదు చెల్లించిన మస్టర్లలో వేలిముద్రలు, సంతకాలు చేయించుకోలేదని, సామాజిక తనిఖీ డిఆర్‌పిలు గుర్తించారు. ఒకరి పేరుమీద మరొకరు పనులకు వచ్చినట్లు వెల్లడించారు. ఎక్కువ మొక్కలు నాటినట్లు రికార్డులో చూపగా క్షేత్రస్థాయిలో మాత్రం తక్కువ మొక్కలు ఉన్నట్లు గుర్తించారు. పని జరిగిన ప్రదేశాలలో నేమ్‌బోర్డులు పెట్టకుండానే బిల్లులు తీసుకున్నట్లు తెలిపారు. మస్టర్లలలో, రికార్డులలో వివరాలు సరిగా నమోదు చేయలేయక పోవడం, తదితర విష యాలను ప్రజావేదికలో వెల్లడించారు. పలు గ్రామాల్లో చేపట్టిన పనుల కొలతల్లో చిన్నచిన్న వ్యత్యాసాలు ఉన్నట్లు వెల్లడించారు. పలు గ్రామాల్లో వలంటీర్లకు నిర్దేశించి రోజుల కంటే ఎక్కువ రోజులు కూలి చెల్లిం చినట్లు తెలిపారు. ప్రాజెక్టు డైరక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు ఉపాధి సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాని తెలిపారు. జరిగిన పనుల అక్రమాలలో రూ. 1,20,000 రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. డ్వామా పిడి వెంకట్రావు, ఎసక్యూసీ వేణు, వెంకటరెడ్డి ఎంపిపి పొనుగోట్ మౌనిక ఎస్టిఎమ్ సత్యనారాయణ. బుజ్జి, ఎంపిడిఒ రసేక్అహ్మద్, ఉమామహేష్, ఆర్‌డబ్లుఎస్ ఎఇ శిరీషా ఉన్నారు.

# 'విపిఆర్'కు ఇంటూరి రాజేష్ మద్దతు

**ప్రజాశక్తి-కందుకూరు :** ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కందుకూరుకు చెందిన టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు నివాసానికి చేరుకున్న నాయకులు వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలు వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులందరితో మాట్లాడారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు వచ్చే ఎన్నికల్లో వేమిరెడ్డి వెంట తామందరం నడుస్తా మని స్పష్టం చేశారు. టిడిపి నేతలు, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు పులివర్తి బసవయ్య నాయుడు, టిడిపి నాయకుడు పొడపాటి శ్రీను, కందుకూరు మండలం మాజీ అధ్యక్షులు పొడపాటి వంశీ, రాష్ట్ర బిసి నాయకులు ఆవుల నరసింహారావు, టిడిపి నెలూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమ్మనబ్రోలు రమేష్, ఎం శ్రీహరి, ఎం శ్రీనివాసరావు, సాలి రాఘవేంద్ర, కె శివాజీ, ఎం మల్లికార్జున , కె. శ్రీను, జి సుబ్బారావు, శ్రీను, కష్ణ, నాగేశ్వరావు, మాలకొండయ్య ,రవి, సుబ్బారావు, బి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ,హరిబాబు చంద్ర , కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పి కోటేశ్వరరావు, కాకు వేణు, డి. మాల కొండయ్య, మరిబోయిన వెంకయ్య, పిగిలి శ్రీనివాసులు, కరేటి గోపాల్, గంజి రామకోటయ్య, కత్తి వసుంధర, కటారి హరి, కారుమంచి తిరపతమ్మ,గోరెంట్ల బ్రహ్మనాయిడు, మాజీ సర్పంచ్ గంగవరపు బ్రాహ్మయ్య ,నడిపినేని లక్ష్మినర్సింహా,కంచెర్ల వెంకటేశ్వర్లు, కోలూరి మోహన రావు వెంకయ్య, జియా జుద్దీన్, కరిముల్లా, కలవకూరి మణి, కిరణ్, రవీందర్,మహిళా నాయకులురాళ్లు కె వసంత, పద్మా, పద్మా ,క్రిష్ణవేణి, సునీత, సరోజనమ్మ, కందు కూరు నియోజకవర్గంలోని టిడిపి సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు ఉన్నారు.

వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇంటూరి రాజేష్

# వైసిపి అరాచకాలకు పరాకాష్ట

### సోమిరెడ్డిపై దాడిని ఖండించిన 'బీద'

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** : సర్వేపల్లి లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నేతత్వంలో గూండా రాజ్యం సాగుతోందని, . సోమిరెడ్డి పై జరిగిన హత్యా యత్నంకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బాధ్యత వహిం చాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వైసీపీ మూకల ఆగడాలకు హద్దు లేకుండా పోతోందని, సామాన్య కార్యకర్త మొదలుకొని పొలిట్ బ్యూరో స్థాయి వరకు ఏ ఒక్కరిని వదలడం లేదన్నారు. గడ్డపార, కర్రలతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై వైసీపీ నేత వెంకటయ్య, వైసీపీ మూకలు విరుచుకు పడిన తీరు రాష్ట్రం లో శాంతి భద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టం చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికే ఉందా ? అన్న సందేహం కలుగుతోందని, రోజుకో దాడి జరుగుతున్నా పోలీసు వ్యవస్థ చేవ చచ్చి చేష్టలుడిగి చూస్తోందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఉద్రేకంగా రెచ్చకొట్టే వ్యాఖ్యలతో, స్థానిక నేతల ప్రోద్బలంతో వైసీపీ అల్లరి మూకలు రాష్ట్ర నలు మూలలా పెట్రేగి పోతున్నారన్నారు. హత్యా ప్రయత్నం చేయడం, తమ పైనే హత్యాయత్నం జరిగిందని టిడిపి నేతల పై ఎదురు కేసులు పెట్టడం వైసీపీ నేతలకు నిత్యకృత్యంగా మారిందన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై దాడి చేసిన వైసీపీ నేతల పై హత్యా ప్రయత్నం కేసులను నమోదు చేయాలని. టిడిపి నేతల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**నెల్లూరు :** గర్భిణులకు సకాలంలో వైద్యసేవలందించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఖాదరవల్లి సూచించారు. మంగళవారం ఆయన ఇందుకూరుపేట మండ లం, జగదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ నెలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాలకు సంబంధించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఐఎల్‌ఆర్, డిప్ ఫ్రీజర్స్‌ను పనితీరును పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వర నాయుడు,డాక్టర్ నవీన్, హెచ్ఈఒ శ్రీనివాసులు,హెల్త్ సూపర్ వైజర్లు రమా,సతీష్ బాబు, మురళి, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్ హెల్త్ అసిస్టెంట్ మాధవ ఉన్నారు.

### నేడు కౌలు రైతులకు నగదు జమ

**పొదలకూరు :** నేడు రైతు భరోసా కింద కౌలు రైతులకు రూ. 13, 500లు, రూ.2,000 మరియు సున్నావడ్డి పంట రుణాలకు సంబం ధించిన నగ దున సిఎం జగన్మోహన్‌రెడ్డి రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారని వ్యవ సాయ శాఖ అధికారి గీతకుమారి మంగళవారం పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

## సమిష్టి కృషితో మాతా శిశుమరణాలు తగ్గింపు

**ప్రజాశక్తి-నెల్లూరు :**ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు జిల్లా వ్యాప్తంగా మాతా శిశుమరణాల తగ్గింపుకు సమిష్టి కృషి చేయాలని వైద్య ఆరో గ్య సిబ్బందికి జిల్లా ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టరు ఖాదరవల్లి సూచన చేశారు.మంగళవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మాతా శిశుఆరోగ్య పరిరక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టరు ఖాదరవల్లి అధ్యక్షత వహించారు. గైనకాలజిస్టు విభాగం హెచ్ఒడి డాక్టరు గీతాలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గైనకాలజిస్టు డాక్టరు లక్ష్మి ప్రియ, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టరు హేమంత్, డాక్టర్లు నిరంజన్, నవీన్, రామకృష్ణ, మంజులమ్మ, డిపిహెచ్ఎన్ఒ బి.శ్రీనివాసరావు, డిపిఒ రమేష్, ఎస్ఒ సహన ఉన్నారు.

## అపోలోలో 'కనెక్టెడ్ కేర్' సేవలు

**ప్రజాశక్తి-నెల్లూరు** :నగరంలోని అపోలో స్పెషాలిటీ వైద్యశాలలో అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని 'కనెక్టెడ్ కేర్' సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. మంగళవారం అపోలోలో వైద్యశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 'కనెక్టెడ్ కేర్' సేవలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మాట్లాడుతూ వైద్యశాల వార్డులో వైద్యచికిత్సలు పొందు తున్న రోగికి ఈ నూతన విధానంతో 24 గంటల పాటు రోగి ఆరోగ్య పరిస్థితి, ఆరోగ్య క్షిణత, ఒక్కమాటలో చెప్పాలంటే ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని సకా లంలో చికిత్సలు అందజేయడం సాధ్యమౌతుందన్నారు. ఇంకా చీఫ్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎకె చక్రవర్తి, హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి మాట్లాడారు. అపోలో హాస్పిటల్ నెల్లూరు యూనిట్ హెడ్ బాలరాజు ఉన్నారు.

# వేమిరెడ్డి వద్దకు రాజేష్ బృందం

### వేర్వేరుగా కలిసిన దాయాదులు

**ప్రజాశక్తి-కందుకూరు** : టిడిపికి వస్తాడనుకుంటున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వద్దకు కందుకూరు నియోజకవర్గ టిడిపి నేత ఇంటూరి రాజేష్ మంగళవారం తన బందంతో వెళ్లారు. టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్ష పదవిలో ఉన్న ఇంటూరి రాజేష్ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుకు మధ్య పొసగటం లేదు. ఇంటూరి నాగేశ్వరరావు నాలుగు రోజుల కిందట నెల్లూరుకు వెళ్లి వేమిరెడ్డిని కలిశారు. ఇప్పుడు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 100 మందికి పైగా అను చరులతో రాజేష్ వేమిరెడ్డిని కలిశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు లోక్‌సభ నియోజ కవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా రంగంలోకి దిగుతాడని భావిస్తున్న విషయం తెలిసిందే. ఇంటూరి రాజేష్, ఇంటూరి నాగేశ్వరరావు వేర్వేరుగా వేమిరెడ్డిని కలవడంతో కందుకూరు నియోజ కవర్గంలో మళ్లీ ముఠా రాజకీయాలు ఊపిరి పోసుకుంటున్నాయి. ఈ రెండేళ్ల కిందట దాయాదులైన వీరిద్దరూ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి పదవి కోసం పోటీపడ్డారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుల మద్దతు నాగేశ్వరరావుకు లభించడంతో ఆయనే ఇన్‌ఛార్జిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత రెండు వర్గాలు కొన్నాళ్లు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించాయి. దీంతో ఆగ్రహం చెందిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వేర్వేరుగా పార్టీ కార్యకలాపాలు సాగించవద్దని రాజేష్ ను ఆదేశించారు. కందుకూరుకి బదులు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పార్టీ పని చూడాలని రాజేష్ ను ఆదేశించారు. ఆ తర్వాత కొన్నాళ్లు కందుకూరు నియోజకవర్గంలో రాజేష్ క్రియాశీలత తగ్గింది. టిడిపి తొలిజాబితాలో ఇంటూరి నాగేశ్వరరావుకు స్థానం లభిం చకపోవ డంతో రాజేష్ మళ్లీ తనదైన రాజకీయం మొదలు పెట్టారు. ఇందులో భాగంగానే వేమిరెడ్డిని కలిశారు. తనతో పాటు నెల్లూరు వెళ్ళిన అభిమానులకు రాజేష్ ఈసారి కందు కూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిత్వం తనకే వచ్చి తీరుతుందని రాజేష్ చెప్పారని తెలిసింది.


వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజేష్ బృందం

వేమిరెడ్డిని సత్కరిస్తున్న ఇంటరి నాగేశ్వరరావు

జయహో బిసి కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి

## బిసిలకు గుర్తింపు తెచ్చిందే టిడిపి

**ప్రజాశక్తి-కావలి**

రాష్ట్రంలో బిసిలకు గుర్తింపు తెచ్చిందే టిడిపి ప్రభుత్వం అని ముఖ్య అతిథిగా టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి మున్సిపాలిటీ, మండలంలోని బి.సి.లకు సంబంధించి నిర్వహించిన జయహో బిసి కార్యక్రమం మంగళవారం సాయంత్రం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయ సభా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున బిసిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు గుర్తింపు తీసుకొచ్చింది పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టిడిపిని చూసి మిగతా పార్టీలు కపట ప్రేమ చూపుతున్నారని తెలిపారు. తన గెలుపుకోసం వీడియోలు, సూచనలు, దయ ఉండాలన్నారు. ప్రభుత్వం వచ్చాక ఇచ్చే పదవుల్లో 50శాతం బిసిలకు కేటాయిస్తామన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు. బిసిలకు ప్రతి సబ్సిడీ, ప్రతి పథకం టిడిపి ప్రభుత్వం మాత్రమే ఇచ్చిందన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి బిసిలు సహకరించాలన్నారు. మీరు ఇచ్చే మద్దతుతో అత్యధిక మెజారిటీతో గెలిచి వైసిపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి తాను దీక్ష తీసుకున్నానన్నారు. ప్రతిఒక్కరూ సైనికులుగా పనిచేసి గెలిపించాలన్నారు. బిసిల బతుకులు మారాలంటే రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అందుకే క్రిష్ణారెడ్డిని అసెంబ్లీకి పంపే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచలబాబు యాదవ్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాలిశెట్టి, ముదిరాజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పిఎల్ రావు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గంజం రామచంద్ర, యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ శ్రీకుర్రి రవీంద్రబాబు, వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఉప్పు భాస్కర్, అగ్నికుల క్షత్రియ సాధికార సమితి జిల్లా కన్వీనర్ కంచర్ల ఘనేంద్ర, నూర్ బాషా జిల్లా సాధికార సమితి కన్వీనర్ షేక్ సుభాని, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు బడుగు వెంకయ్య, పట్టణ బిసిసెల్ అధ్యక్షులు శివాజీ గుండ్లపల్లి, మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర బిసి సాధికార సమితి సెక్రటరీ కావేటి చిన కోటయ్య, కమ్మిశెట్టి రమణయ్య, జిల్లా యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి విజయ్ కుమార్, టిఎన్‌టియుసి అధ్యక్షులు ఎన్.శాంతికుమార్, కావలి పట్టణ యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ఆవాజ్ కమిటీ సందర్శన

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :** ఆత్మకూరు ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సుల్తాన్ షాహిద్ దర్గా శ్మశాన వాటికను సందర్శించారు. అనంతరం ఆవాజ్ మండల కార్యదర్శి యస్థాని బాషా మాట్లాడుతూ అడవిని తలపిస్తున్న శ్మశాన వాటికలోని కంపచెట్లను తొలగించి అంతర్గత రోడ్లు వేసి కరెంటు పోల్స్ వేసి వాటికి లైట్లు వేయాలని వక్ఫ్‌బోర్డ్ అధికారులను కోరారు. అలాగే ఈద్గా ప్రహరీ గోడ నిర్మించాలని ముస్లిముల కోసం నిర్మించి ఉన్న షాదీ మహల్‌లలో ఒకటి కూడా పెళ్లిళ్లు చేసుకోవడానికి ఉపయోగపడే స్థితిలో లేవని అందువల్ల ముస్లిం సోదరుల కోసం నూతన షాదీ మందిర్ నిర్మించాలని మండల కమిటీ డిమాండ్ చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్. రఫీ అహ్మద్, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రవూఫ్, షేక్.రియాజ్, ఆత్మకూరు మండల కమిటీ సభ్యులు మస్తాన్, అల్లాబక్షా, ఇస్మాయిల్, సల్మాన్ ఖాన్, నాయబ్, వలీ, చాన్‌బాషా, ఖలీల్, షరీఫ్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

## రికార్డులు పరిశీలన

**ప్రజాశక్తి-ఉదయగిరి :** స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళ వారం జిల్లా రిజిస్టర్, మార్కెటింగ్ ఆడిట్ అధికారి సి.రాజహరివర్మ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో జరిగిన క్రయవిక్రయాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రయవిక్రయాలపై సిబ్బంది తీసుకోవాల్సిన తగు సూచనలు సలహాలను తెలియజేశారు. అలాగే కార్యాలయానికి వచ్చే క్రయవిక్రయదారులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయవాణి, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పీజీ కాలేజీలో 'పంచ్ ప్రాణ్' సదస్సు

**ప్రజాశక్తి-కావలి :** స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజ్ (పీజీ సెంటర్) ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో యువ సంవాద్ - ఇండియా ఎ 2047 అనే కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించిన "పంచ్ ప్రాణ్" అనే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బి.హరిబాబు ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఒంగోలు, ప్రత్యేక అతిథులుగా పీలేరు ప్రభుత్వ కళాశాల ఎన్.సి.సి. ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకటరమణయ్య, ఎన్‌సిసి ఆఫీసర్, జిల్లా నెహ్రూ యువకేంద్ర కన్వీనర్ డాక్టర్ ఎ.మహేందర్ రెడ్డి, కన్వీనర్, కావలి పిజి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిలుమూరు శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పంచప్రాన్‌లను సరైన రీతిలో అర్థం చేసుకోవాలన్నారు. తద్వారా భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందిటట్లుగా చూడాలని యువతను కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ యువత సర్వముఖా భివృద్ధికి ఎన్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన డాక్టర్ ఎం.వెంకట రమణయ్య పంచప్రాణ్ ఉద్దేశాన్ని విశిష్టతను సవివరంగా సదస్సుకు హాజరైన విద్యార్థులకు విశధీకరించారు. పంచప్రాణ్‌పై విద్యార్థులకు పోటీలను నిర్వహించిన అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1 ఆఫీసర్ డాక్టర్ సుశీల పాల్గొన్నారు.

## 'గీతాంజలి' క్రీడాకారుడి ప్రతిభ

**ప్రజాశక్తి-కోవూరు :** మహారాష్ట్ర నాందేడులో ఇటీవల నిర్వహించిన పెన్కాప్ సిలాట్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ సిఎస్ఇ విద్యార్థి.కె. జర్మియ శోభిత్ రెండు కాంస్య పథకాలు కైవసం చేసుకుని గీతాంజలి పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్కుమార్ తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని మరింత వెలికి తీసేందుకు కళాశాల యాజమాన్యం అన్ని వసతులను కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, సహాయ పీడీ వి. హరిప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన గంధ మహోత్సవం

**ప్రజాశక్తి-మర్రిపాడు :** మండలంలోని నందవరంలో శ్రీశ్రీ హజరత్ సయ్యద్ మస్తాన్ వలీ స్వామి 233వ గంధ మహోత్సవం ఘనంగా ముగించారు. మంగళవారం ఉదయం గంధాన్ని ఆస్తాన-ఏ- షాబ్దరసూల్ నుండి ఫకీర్ల డప్పుల నడుమ దర్గా వద్దకు చేరుకొని దర్గాలో స్వామివారి సమాధిపై గలేఫ్, పూలుచాదర్, సుగంధ ద్రవ్యాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. గంధ మహోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు దర్గా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా, సయ్యద్ ఖైరుల్లాషా, సయ్యద్ సాని తురాబ్ అలీషా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-కోవూరు :** స్థానిక రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం అమ్మవారి 15వ ప్రతిష్టా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 9గంటల కరెంటు ఇవ్వండి సారూ..

### విద్యుత్ ఎఇ శ్రీనివాసులురెడ్డిని అడ్డుకున్న రైతులు

**ప్రజాశక్తి కావలి రూరల్**

తమ పంటలు చివరి దశకు చేరుకున్నాయని కేవలం కరెంటు లేక సాగునీరందక ఎండిపోతున్నాయని తమకు 9గంటల వ్యవసాయ విద్యుత్‌ను అందించాలని రైతులు కోరారు. ఈ మేరకు కావలి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి వ్యవసాయానికి కరెంటు నిలిచిపోవడంతో వ్యవసాయానికి నీటి సరఫరా లేనందున ఎండిపోతున్న పంటలను, కరెంటు సమస్యను పరిశీలించడానికి మంగళవారం వచ్చిన కావలి రూరల్ విద్యుత్ ఎఇ శ్రీనివాసుల రెడ్డిని రైతులు నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో బోర్లు కింద ఆధారపడి సుమారు 300ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటున్నామని సంక్రాంతి దగ్గర నుంచి దాదాపు 30 రోజులపాటు తమ ఊరికి సరిగ్గా నాణ్యమైన 9గంటల కరెంటు సరఫరా కాకపోవడంతో దాదాపు 50, 60 మోటర్లు కాలిపోయాయని, కరెంటు సరిగా లేకపోవడంతో ఇచ్చే 7గంటల కరెంటు కూడా రెండు గంటలు ఆపడం జరుగుతుందన్నారు. దానివల్ల పంటలకు సరిగా నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గతంలో సోమిరెడ్డి పల్లె లైన్ నుండి కరెంటు వచ్చే వాళ్లని లోడు ఎక్కువగా ఉన్నందున కరెంటు సమస్యలు ఉన్నాయని ఎఇని కోరగా, స్పందించిన ఆయన కొత్తపల్లి నుండి కావలికి రోడ్డు పక్కన ఉన్న చెట్లను కొట్టిస్తే కావలి నుండి కరెంటు ఇచ్చే మార్గం చేస్తామని చెప్పారన్నారు. దానికి తగినట్లు ఊర్లో ఉన్న గ్రామస్తులు అందరూ బోరికి తలా రూ.100 వేసుకొని రూ.30వేలు ఖర్చుపెట్టి రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించినట్లు తెలిపారు. తర్వాత నాలుగు రోజులు బాగానే కరెంటు వచ్చిందని అయితే మళ్లీ గత మూడు రోజుల నుండి కరెంటు రావడం లేదని ఇప్పుడు పంటలు చివరి దశకు వచ్చాయని రెండు, మూడు తడులు ఇస్తే పంటలు చేతికొస్తాయన్నారు. ఇప్పుడు కరెంట్ ఇవ్వకుండా తడులు గాని వెయ్యలేకపోతే చేతికి వచ్చిన పంట నష్టపోవాల్సిన పరిస్థితి ఉంటుందని వాపోయారు. ఎండనక వాననక అహర్నిశలు చమటోర్చి కష్టపడి పండించుకున్న పంట తమకు దక్కకపోతే తాము ఆత్మహత్య చేసుకోవడం తప్పదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ పంట పొలాలకు విరివిగా తొందరగా నాణ్యమైన 9గంటల కరెంటు ఇస్తే తమ పంటలు చేతికి దక్కుతాయని కోరారు. కార్యక్రమంలో రైతులు పాటిబండ్ల కృష్ణయ్య, చిమ్మిలి హజరత్, చిమ్మిలి మోహనరావు, చిమ్మిలి మార్కండేయులు, చిమ్మిలి మహేశ్వరరావు, చిమ్మిలి సురేష్, తోమాటి వెంకటేశ్వర్లు, తదితర రైతులు పాల్గొన్నారు.

ఎఇని అడ్డుకొని సమస్యలు తెలియజేస్తున్న రైతులు

## సమస్యలను పరిష్కరించాలని వినతి

**ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఎల్ఆర్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో పలు సమస్యలపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ షేక్‌ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఎల్ఆర్‌పల్లి శాఖ కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సందాని మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు, లక్ష్మణరావుపల్లి, సాయిబినెంటర్ నుండి రామాలయం వీధి చివరివరకు మంజూరైన సిసిరోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మామిడి డ్రైనేజీ కాలువ పడిపోయి మురుగు నీరు ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు. వెంటనే కాలువను తుడిచివేసి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. ఎస్‌ఎంకె పార్కులో ఉన్న ముళ్లపొదలను తొలగించి దానిని పార్కుగా చేసి విద్యార్థులకు, ప్రజలకు పార్కుగా అందుబాటులో ఉంచాలని పైసమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, కృష్ణ మోహన్, కలేషా, గంధి సుధాకర్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

**ప్రజాశక్తి-ఉదయగిరి :** ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్, తహశీల్దార్ నెహ్రూబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు పరిశీలించా మన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## నేడు జెవివి సైన్స్ దినోత్సవ సభ

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం రెడ్‌క్రాస్ భవనంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల సభ జరుగుతుందని వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 3గంటల నుండి కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనం (ఆర్‌డిఓ కార్యాలయం వెనుక వైపు)లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఫిబ్రవరి 13వ తేది నుండి 21వ తేది వరకు సైన్స్ వారోత్సవాల్లో భాగంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు పోటీలలో గెలుపొందిన 28 పాఠశాలల నుండి దాదాపు 160 మంది విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తారని తెలియజేశారు. కావున పాఠశాల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను కచ్చితంగా రెడ్‌క్రాస్ భవనానికి రావాలని కోరారు.

## రేషన్‌షాపుల్లో చక్కెర, కందిపప్పు కరువు

**ప్రజాశక్తి-విడవలూరు**

మండల పరిధిలోని రేషన్ దుకాణాలలో చక్కెర, కందిపప్పు ఇవ్వడం లేదని, రేషన్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రేషన్ డీలర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జివి కృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లాలో చౌక దుకాణాలలో మార్చి రేషన్ దుకాణాలలో కందిపప్పు, చక్కెర ఇవ్వకపోవడంతో రేషన్ దుకాణదారులపై కార్డుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే ఐసిడిఎస్ ఎమ్‌డిఎమ్ రకం బియ్యం కానీ సరైన సమయానికి రేషన్ దుకాణాలకు చేరవేయడం లేదని, రేషన్ డీలర్లు జిల్లాలోని 11 ఎంఎల్‌సి గోడౌన్ వద్దకు వెళ్లి బాడుగ వాహనాలలో సరుకులు తీసుకురావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రతి రేషన్ డీలర్ దగ్గర ఉండి ఎంఎల్‌సి గోడౌన్ వద్ద నుండి తూకాలు వేయించుకొని రాత్రనకా పగలనకా అవస్థలు పడుతున్నారన్నారు. రేషన్ దుకాణాలలో ఒక వస్తువు ఉంటే ఒక వస్తువు ఉండదని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ కార్డుదారులకు చక్కెర, కందిపప్పు సరైన సమయానికి రేషన్ దుకాణాలకు డీలర్ల వద్దకు అందజేయాలని కోరారు. అయితే జిల్లాలోని చౌక దుకాణాల డీలర్లు లైసెన్సులు రూ.500 బ్యాంకులో చలానా కట్టి ఆ పత్రాలను మీసేవ కేంద్రంలో లేదా సమీపంలోని సచివాలయంలో అందజేయాలని డీలర్ల ఫింగర్ ప్రింట్స్ వేయాలన్నారు. జిల్లాలోని ప్రతీ రేషన్‌దారులకు వర్తిస్తుందన్నారు.

మాట్లాడుతున్న జివి కృష్ణారెడ్డి

## టైలర్స్ డేను విజయవంతం చేయండి

**ప్రజాశక్తి-కావలి**

టైలర్స్ డే సందర్భంగా బుధవారం ఉదయం 8గంటలకు ఆర్‌టిసి బస్టాండ్ నుంచి ఎవిఎస్ కళ్యాణ్ మండపం వరకు జరిగే ర్యాలీలో ప్రముఖులతోపాటు, టైలర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాల్యాద్రి, ట్రెజరర్ వేణు, జాయింట్ సెక్రెటరీ ఆలా శ్రీనాథ్ కోరారు. మంగళవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో వారు అసోసియేషన్ సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫిబ్రవరి 28న టైలర్స్‌డే సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి కావలి ఇన్‌ఛార్జి కావ్య క్రిషార్ణారెడ్డి, కావలి జనసేన ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, డి.ఎస్.పి. వెంకటరమణ, ఆర్‌డిఒ శీనానాయక్ తదితర ప్రముఖులు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు టైలర్స్ అందరూ పాల్గొనాలని కోరారు. అలానే టైలర్స్ అసోసియేషన్ భవన కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. రెడీమేడ్ దుస్తులు వల్ల టైలర్స్ అందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలా కాకుండా టైలర్స్ కూడా రెడీమేడ్ దుస్తులను ఇవ్వగలిగితే తమ అందరికీ జీవన భృతి కల్పించిన వారవుతారన్నారు. అలానే 45యేళ్లు దాటిన టైలర్స్ అందరికీ పెన్షన్ సదుపాయాన్ని ప్రభుత్వాలు అందించాలని కోరారు. అలానే ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం చేయూత కింద ప్రతి టైలర్‌కు సంవత్సరానికి రూ.10వేలు అందించారని, రాబోయే ప్రభుత్వాలు కూడా అదే విధంగా టైలర్స్‌ను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మాలకొండా రెడ్డి, సెక్రటరీ రెహమాన్, సభ్యులు శ్రీహరి, అల్తాఫ్, జమీర్, రసూల్, నారాయణరెడ్డి, రామ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టైలర్స్ అసోసియేషన్ నాయకులు

## వైకుంఠపురం బ్రిడ్జిని పూర్తి చేసేదెప్పుడు..?

**ప్రజాశక్తి-కావలి**

ఇక్కడెక్కడో 500కు పైచిలుకు ఫ్లై ఓవర్ - అండర్ బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేయడం కాదని, కావలి వైకుంఠ వద్ద ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైకుంఠపురం బ్రిడ్జిని అర్ధాంతరంగా ఆపేసి, నిత్యం ఎందరో పాదచారులు, టూ వీలర్స్, ఆటోలు, ఫోర్ వీలర్స్ వెళ్లే వైకుంఠపురం, నార్త్ జనతాపేటల నుండి రైల్వే గేటు అవతల పట్టణంలో ఏ పని చేసుకోవాలన్నా " అర్ధాంతరంగా బ్రిడ్జి" నిర్మాణ పనులను ఆపేసి ఎందరికో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నా నాలుగేళ్లుగా ప్రభుత్వాలు మౌనం వహించాయన్నారు. ముసునూరు టోల్ ప్లాజా వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జికి బిజెపి శంకుస్థాపన చేయడం అమృత భారత్ రైల్వే స్టేషన్ పథకాన్ని ఎన్నికలకు ముందు ఓట్లబ్యాంకు కోసం చేయడమేనని చెప్పకనే చెప్పినట్లయిందన్నారు. వైకుంఠపురం రైల్వేగేట్ వద్దప్రారంభించి, మధ్యలో ఆపేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఫ్లైఓవర్ పనులను తక్షణమే చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-మర్రిపాడు**

మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ మనోహర్‌రాజు తెలియజేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, గ్రామీణ నీటిపారుదల, పారిశుద్ధ్యం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, వ్యవసాయ శాఖపై సమీక్ష జరుగుతుందన్నారు. కనుక మండల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తప్పక హాజరు కావాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఆర్‌డిఒ పరిశీలన

**ప్రజాశక్తి-అనంతసాగరం**

మండలంలోని మంగుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత పరిశీలించారు. పాఠశాలల్లో కరెంటు, ఫర్నిచర్, మూత్రశాలలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం అవసరమైన ప్రత్యేక వసతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేవూరు స్మశాన భూములను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఆమెవెంట తహశీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్పంచ్ బుజ్జమ్మ ఉన్నారు.

## పాడి రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-కోవూరు**

రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలపై వారిలో అవగాహన అవగాహన పెంచేలా పశు వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. మండలంలోని వేగూరు, లేగుంటపాడు, ఇనమడుగు గ్రామాల్లోని పశు వైద్యశాలలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక శాంతినగర్లోని పశు వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యతో పలు విషయాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌బికెల్లో ఉన్న పశు సహాయకులు వారి వారి పరిధిలో పాడి రైతులకు పశు విజ్ఞాన బడి, తదితర అంశాలపై అవగాహన పెంచేలా చూడాలన్నారు. అదేవిధంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. పాడి రైతుల్లో కృత్రిమ గర్భధారణపై మరింత అవగాహన కల్పించి మేలుజాతి పశు ఉత్పత్తికి తోడ్పడేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇటీవల బర్డ్ ఫ్లూ సోకిన గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిపై సందర్భంగా ఆయన డాక్టర్ కృష్ణ మౌర్యతో చర్చించారు. పశు బీమా కార్డులను త్వరగా పాడి రైతులకు అందించేలా పశు వైద్యులు, పశు సహాయకులు చొరవ తీసుకోవాలని తెలిపారు.

## దుకాణాల రిజిస్ట్రేషన్లు తప్పనిసరి

**ప్రజాశక్తి-కావలి**

ఎపి కార్మిక కమిషనర్, విజయవాడ వారి ఆదేశానుసారం దుకాణాలు, సంస్థలకు 29వ తేదీలోగా రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవాలని కావలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎన్.హరిబాబు ప్రకటనలో కోరారు. ఇంతకు ముందే రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఉన్నవారు రెన్యూవల్ చేయించుకోవాలని ఆలా చేయించుకోక పోతే అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించండి

**ప్రజాశక్తి-అనంతసాగరం**

మండలంలోని జగనన్న గృహ లబ్ధిదారులకు అపోహలు తొలగించి త్వరితగతిన వారితో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి తాజ్‌మస్రూర్ హౌసింగ్ ఎఇని ఆదేశించారు. మంగళవారం ఆయన మండల అభివృద్ధి కార్యాలయంలో హౌసింగ్ ఎఇ, ఇంజనీర్ అసిస్టెంట్, ఎపిఒ, ఎపిఎంతో గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 400మందికి పైగా జగనన్న లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఎంపిడిఒకు హౌసింగ్ ఎఇ శరత్ వివరించారు. లబ్ధిదారులు ఇల్లు నిర్మాణాలు చేపడితే ఎన్నికల సమయంలో బిల్లులు పడతాయా లేవా సందేహంలో ఉన్నారని ఇంజనీర్ అసిస్టెంట్లు అధికారులకు వివరించారు. దానిపై అధికారులు స్పందిస్తూ ఎన్నికలకు సంబంధం లేదని ఇళ్ల నిర్మాణాలు చేపడితే బిల్లులు వారం రోజుల్లో పడతాయని ఇంజనీర్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలో సిమెంట్ కొరత లేదని హౌసింగ్ ఎఇ తెలిపారు. ఉపాధి, వెలుగులో సమస్యలు ఉంటే జగనన్న గృహ లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎపిఎం వెంకటరమణరావు, ఎపిఒ దయాసాగర్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ తాజ్‌మస్రూర్

## 20వ వార్డులో కమిషనర్ సందర్శన

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

స్థానిక 20వ వార్డులోని సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ధర్నా చేపట్టడంతో మంగళవారం కమిషనర్ సిబ్బందితో కలిసి 20వ వార్డులో కమిషనర్ షేక్ ఫజులుల్లా పర్యటించారు. ఈ మేరకు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి వార్డులోని డ్రెయినేజీ సమస్యలు వీధిలైట్లు నీటి సమస్యలు మొదలగు సమస్యలను కమిషనర్‌కు వివరించారు. కార్యక్రమంలో వంటేరు మల్లికార్జున, మున్సిపల్ ఎఇ ప్రసాద్, ఆర్ఐ ఖాసీం, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, స్థానిక వార్డు వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఎన్ ప్రసాద్‌రావుకు సన్మానం

**ప్రజాశక్తి-కావలి :** ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా కావలి సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో మంగళవారం బి.వి.రత్నమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవిఎన్ ప్రసాద్‌రావుకు చిరుసత్కారం చేశారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష, సంయుక్త సేవాసంస్థ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, లెక్చరర్ పేరూరి వెంకటసాయి తేజ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాదర్ భాషా, అజిత్ బాబు మాట్లాడుతూ ప్రసాద్‌రావు విశ్రాంత లెక్చరర్‌గా ఉంటూ అయన సతీమణి దివంగత విశ్రాంత ప్రధానోపాధ్యాయిని బి వి రత్నమ్మ, విశ్వోదయ, బాలికల ఉన్నత పాఠశాల కావలిలో గణితశాస్త్ర పండితురాలిగా గతంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు. ఈ నేపథ్యంలో రత్నమ్మ పేరుపై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ముఖ్యంగా 8,9,10 తరగతి విద్యార్థులకు, గణిత శాస్త్రంలో మేధాశక్తిని, మంచి ప్రావీణ్యతను పెంచుకోవడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ఎమ్‌విఎన్ ప్రసాదరావు వారి సొంత నిధులతో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ర్యాంకులు సాధించిన వారికి విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో మెమెంటోలు ప్రశంశాపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరైన ప్రతిఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేస్తామన్నారు. జాతీయ, అంతర్జాతీయ, మాతభాషా దినోత్సవాలు నిర్వహించి, వివిధ విభాగాల్లో టెస్టులు ని ర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.



**ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి**

మా క్లయింట్ అయిన **మెట్టు సురేష్,** డోర్ నెం.26-1-1920, శ్రీనగర్ కాలనీ, అన్నమయ్య సర్కిల్, నెల్లూరు నగరంలో కాపురం ఉంటున్నాడు. మా క్లయింట్‌కు సంబంధించి మాగుంట లే అవుట్‌లో QBS Haikr & Beauty Unisex Salon పాయింట్ ఉంది. మా క్లయింట్ Salon కు సంబంధించిన కరెంటు అకౌంట్ **HDFC బ్యాంక్‌లో** మెయిన్ బ్రాంచ్‌లో ఉంది. మా క్లయింట్ అకౌంట్ సంబంధించిన చెక్ బుక్, అగ్రిమెంటు కాపీ, చెల్లుకు సంబంధించిన ఒరిజినల్ కరెంటు అకౌంట్ డాక్యుమెంట్లు **తే26-02-2024 ది న** పోయినవి. చెక్ బుక్ నెంబర్లు: **000003 to 000007, 0000011 to 0000019** మరియు **0000022, 0000024, 0000025, 0000051 To 0000058** ఈ విషయంను మా క్లయింట్ బ్యాంక్ నందు తెలిపి వాటిని క్యాన్సిల్ చేసి ఉన్నాము. ఈ చెక్స్ మరియు డాక్యుమెంట్లు ఎవరికైన దొరికినయెడల ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు. ఈ విషయమును సంబంధిత పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ ఇచ్చివున్నాము.

**ఎస్‌కె.రియాజ్ బాషా,** బి.ఎ., బి.ఎల్.,
**పి.వి. సుధీర్ కుమార్,** ఎం.ఎస్‌సి., ఎల్.ఎల్.బి..,
అడ్వకేట్స్, బార్‌కాస్ స్టేట్‌బ్యాంక్ ఎదురుగా, నెల్లూరు.
సెల్: **97019 23246**

## 'హెల్పింగ్ హ్యాండ్స్' మాలికి సత్కారం

**ప్రజాశక్తి-కావలి**

ప్రపంచ ఎన్‌జిఒ దినోత్సవం సందర్భంగా మంగళవారం 39వ వార్డులోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్వాహకులు వి.ఎమ్. ఎన్.ఆర్. మాలి, ప్రతినిధి హరీష్ లను ఘనంగా సత్కరించారు. నిస్వార్థంగా సొంత నిధులతో సేవలు అందించే నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ (ఎన్.జి.ఒ.)లకు అంటూ ఒక ప్రత్యేక దినమే ఫిబ్రవరి 27 అని ముఖ్య అతిథిగా పేర్కొన్న జ్ఞాన భారతి చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీసాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ మాలి, హరీష్‌లను సత్కరించడం అభినందనీయ మన్నారు. కరోనా సమయం ఎంతోమందికి ప్రాణదానం చేసిన మాలి, అన్నం బండి ద్వారా నిత్యం పేదల కడుపు నింపుతూ సమాజానికి తన వంతు సేవలు అందిస్తున్న క్రమంలో ప్రపంచ ఎన్‌జిఒ దినోత్సవ సందర్భంగా ఈ సత్కారం అందిస్తున్నట్లు మాధవి తెలిపారు. మానవ సేవే మాధవ సేవగా సేవలు అందిస్తున్న తమకు సేవా రంగంలో ఎంతోమంది మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఇస్తున్న శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కారం లభించడం ఆనందంగా ఉందని వి.ఎమ్.ఎన్.ఆర్. మాలి, హరీష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కమల్‌కుమార్, వెంకట్రావు, పద్మ పాల్గొన్నారు.

**శ్రీ పొట్టిశ్రీరాములు ప్రాథమికోన్నత పాఠశాల, గూడూరు**
**ఉద్యోగ ప్రకటన**

ఆం.ప్ర.గౌరవ ఉన్నత న్యాయస్థానం CC No SRNo:26369 in WPNo.40923/2022 నందు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి గారు నెల్లూరు వారి అనుమతితో శ్రీ పొట్టిశ్రీరాములు ప్రాథమికోన్నత పాఠశాల నందు క్రింద తెలిపిన పోస్టుల (గ్రాంటి ఇన్‌ఎయిడ్) నియామకమునకు దరఖాస్తులు కోరుచున్నవి. అర్హులైన వారివారి విద్యార్హతలు, పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు మరియు కులధృవీకరణ పత్రము కలిగిన అటెస్టెడ్ సర్టిఫికెట్లు నకళ్లతో కలిపి తేది 5-3-2024లోపు స్వంత చిరునామా కలిగి తగిన పోస్టేజి స్టాంపులు అతికించిన కవరు జతచేసి ఈ క్రింది అడ్రస్సుకు రిజిష్టర్‌పోస్టులో/ స్వయంగా పంపవలసినదిగా కోరడమైనది (ప్రభుత్వ నిబంధనలకు లోబడి).

Hindhi Pandit - 1 Gr II,
Telugu Pandit - 1 Gr II,
SGT BCA

Correspondent
SPSUP School
Guduru

**మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**I.P.No. 26 / 2022**

**ఏకాంబరం నరశింహరావు,**
మరియు వగైరా - పిటిషనర్స్
Vs
**బోడె మాలకొండయ్య**
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R26. **వేదగిరి వెంకట నారాయణ రావు,**
తండ్రి **కృష్ణమూర్తి,** R/o. బ్రాహ్మణ వీధి,
శివాలయం వీధి, గుడ్లూరు గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అయ్యా,
పై నెంబరు ఇన్‌సాల్‌వెన్సీ పిటిషన్‌లో పిటిషనర్స్, నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుటవలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వలన, పై కోర్టువారు నీకు నోటీసు ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే 01-03-2024** దిన వాయిదా వేయబడివున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేది యందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: 01-03-2024

(పైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**శ్రీ పెన్నా కృష్ణయ్య**
**శ్రీ నాదెళ్ళ యల్లమందరావు**
పిటిషనర్స్ తరపు అడ్వకేట్స్, కందుకూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

## బాధితుల ఆందోళన

**ప్రజాశక్తి-నెల్లూరు**

చీటీ పాటల పేరుతో సుమారు మూడు కోట్ల రూపాయల వరకు తమకు ఎగ్గొట్టి నిర్వాకురాలు పారిపోయారని, కేసు నమోదు చేసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. మంగళవారం వేదాయపాళెం పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేప ట్టారు. నగరంలోని కొత్తూరు రాజారాం నగర్‌కు చెందిన రాజాల లలితమ్మ అనే మహిళ తమ వద్ద చీటీ పాటలు వేసుకుని నగదు చెల్లించకుండా పారిపోయిందని, తమకు న్యాయం చేయాలని బాధితులు ఐదవ నగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పల్స్‌పోలియో నిర్వహణపై అవగాహన

**ప్రజాశక్తి-సీతారామపురం**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని వచ్చే మార్చి 3వ తేదీన మండలంలో నిర్వహించాల్సిన సందర్భ ంగా మంగళవారం స్థానిక శ్రీ శక్తి భవనంలో మండలంలోని ఉపాధ్యాయులు, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి పల్స్ పోలియో నిర్వహణపై మండల అధికారులు అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డ వయస్సు నుండి 5 సంవత్సరాల లోపల పిల్లలకు వచ్చే 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. అదేవిధంగా 4, 5 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలు ఉంటే వారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. మండలంలో 0–5 సంవత్సరాల పిల్లలు 1932 మంది టార్గెట్ ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. మండలంలో గ్రామాల వారీగా 38 బూత్‌లు, బస్టాండ్‌లో ఒక బూత్, మొబైల్ బూత్ ఒకటి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ అబ్దుల్ కలామ్ ఆజాద్, మెడికల్ ఆఫీసర్ ఎ.స్వప్న, ఎంఇఒ మస్తాన్‌వలీ, ఎంపిహెచ్ఇఒ మజీద్, ఎంపిహెచ్ఎస్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్లకు సేవారత్న పురస్కారాలు

**ప్రజాశక్తి-కావలి రూరల్**

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా అందించేందుకు ఏర్పాటుచేసిన వలం టీర్లు ఎంతో సేవాభావంతో పనిచేశారని మాజీ జెడ్‌పిటిసి కందుల శ్రీనివాసులు తెలిపారు. కావలి మండల పరిధిలోని ఆముదాలదిన్నె సచివాలయంలో బుధవారం గ్రామ వలంటీర్లకు సేవారత్న పురస్కారాలు మాజీ జెడ్‌పిటిసి కందుల శ్రీనివాసులు, సర్పంచి వుడా బ్రహ్మానం దం వలంటీర్లను సన్మానించి పురస్కారాలు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందిం చాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ చాలా గొప్పదని కొనియాడారు. తక్కువ వేతనానికి ప్రజలకు వలంటీర్లు చేస్తున్న సేవలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పురస్కారాలు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి నరేంద్ర, వలంటీర్లు సునీత, మహేష్, వెంకటకృష్ణ, శివకృష్ణ, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు సిటీ**

భారత ఎన్నికల సంఘం నిర్దేశిం చిన నియమాలు, ఆదేశాలు, విధివిధానాలను ప్రతి ఒక్కరూ ఖచ్చి తంగా పాటించాలని ,నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం - 117 పరిధిలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్.ఓ/ కమిషనర్ వికాస్ మర్మత్, అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సెక్టార్ ఆఫీసర్స్, సెక్టార్ పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏలాంటి సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసు కొచ్చి, పరిష్కారం పొందాల న్నారు. పోలింగ్ కేంద్రాలలో మంచినీరు, బారికేడ్లు, విద్యుత్ సౌకర్యం, ఇంటర్నెట్, టెలిఫోన్, సి.సి. కెమెరాల ఏర్పాటు,

సమావేశానికి హాజరైన అధికారులు

ఫర్నిచర్, టాయిలెట్స్, అవసరమైన కేంద్రాల్లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ, పటిష్టమైన ఏర్పాట్లతో పాటు, అల్లర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తుల వివరాలను ముందుగానే సేకరించి ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. పోలింగ్ రోజున అన్ని కేంద్రాలను ఎన్నికల అధికారులు సందర్శించేందుకు వీలుగా నిర్దిష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌక ర్యాలు కల్పించా లన్నారు. వికలాం గులు, వయోవృద్ధుల కోసం అన్ని కేంద్రాల్లో వీల్ చైర్లు, ప్రత్యేక సౌకర్యాలు కల్పించా లన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏ.ఈ. ఆర్.ఓలు, పి.దేవి కుమారి, వెంకటేశ్వరరావు, టీ.పి.ఆర్. ఓ.ప్రసాద్ పాల్గొన్నారు.

# పాపిరెడ్డిపాళెంలో కోళ్లు చోరీ

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

గత ఐదారు నెలల నుంచి జరుగుతున్న కోళ్ల దొంగల ముఠా గుట్టును గ్రామస్తులు రట్టు చేశారు. ప్రస్తుతం కోళ్ల దొంగలోని ఒకరు పోలీసుల అదుపులో ఉన్నాడు. కోళ్ల చోరీలపై పోలీసులకు అందిన ఫిర్యాదు మే రకు వివరాలిలా వున్నాయి.. మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలో కొంతకాలం నుంచి వరుస కోళ్ల చోరికి గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కోళ్ల యజమాని నెట్రంబాక వెంకట రమణయ్య కోళ్ల చోరీల ఘటనపై నిఘా పెట్టారు. కోళ్ల చోరీకి యత్నిస్తున్న వారి లో ఇద్దరిని పట్టుకున్నారు. వీరిలో ఒకరు తప్పించుకొని పారిపోగా, ఒకడు దొరికి పోయాడు. దొరికిన దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్ప గించారు. పోలీసుల విచారణలో కో ళ్ల దొంగల ముఠా రట్టు అయింది. ఈ ముఠాలో మొత్తం వివిధ గ్రామాలకు చెందిన 10 మంది వరకు స భ్యులున్నట్లు సమాచారం. ఈ ముఠా ఉదయం గ్రామంలో సంచ రించి రాత్రి సమయాల్లో కోళ్ల చోరీలకు పాల్పడుతుందని తెలిసింది. ఇప్పటి వరకు 50కి కోళ్ళు, రెండు పొట్టేళ్లు దొంగిలించినట్లు సమాచా రం. పోలీసుల సమగ్ర విచారణలో ఈ ముఠా ఎక్కడెక్కడ దొంగతనాలకు పాల్పడిందో తెలియాల్సి ఉంది. ఈ ముఠాలో ఇస్కపాలెం గ్రామానికి చెందిన వారు కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ ముఠాలో సభ్యులు అంద రూ యువకులే కావడం గమనార్హం.

# టిడిపిలో పలువురు చేరిక

పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలుకుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

**ప్రజాశక్తి- నెల్లూరు సిటీ**

తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు, టిడిపి జనసేన పార్టీలకు అండగా నిలబడి.. మేమున్నా మంటూ కలిసికట్టుగా పార్టీలోకి వచ్చి గెలిపించి తీరుతామని నేతలు, కార్యకర్తలు, ప్రజలు తెలుపుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడు కు చెందిన మాజీ సర్పంచ్ శనగల దయాకర్ వారి మిత్రబృ ందం రూరల్ కార్యాలయంలో మంగళ వారం ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని రోజుల్లో మేమందరం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీకి అండగా నిలబడతామని పెద్ద ఎత్తున వాడవాడల నుంచి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నార న్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చరిత్ర ఎరుగని మెజారిటీతో, భవిష్యత్తులో మళ్లీ రావాలన్నా కూడా రాని అతిపెద్ద మెజారిటీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ విజయం సాదించబోతుందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం, అభివృద్ధి రెండు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తలకృష్ణ, కూకటి హరి బాబు యాదవ్, బాణాల ఉదయ్, శనగల శ్రావణ్, శ్రీపతి గోపాల్, శ్రీపతి నాగేంద్ర, దార అనిల్, మోచర్ల శీనయ్య, మోచర్ల వెంకయ్య, కమతం పెంచల ప్రసాద్, బాణాల సురేంద్ర, బాణాల మస్తాన్, బాణాల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంపింగ్ హౌస్ పరిశీలన

**ప్రజాశక్తి-సంగం**

సంగం బ్యారేజీ వద్ద ఉన్న నెల్లూరు డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన పంపింగ్ హౌస్‌ను నెల్లూరు నగర టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు మంగళవారం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కృష్ణయాదవ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. నెల్లూరు నుండి భారీ వాహన శ్రేణితో అక్కడికి చేరుకుని పంపింగ్ హౌస్ వద్ద నిరసన చేపట్టారు. గత టిడిపి ప్రభుత్వంలో మాజీ మంత్రి నారాయణ నెల్లూరు డ్రింకింగ్ ప్రాజెక్ట్‌ను నిర్మించారన్నారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టును గడిచిన ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక్కడున్న ఈ సమస్యలను నెల్లూరు నగర ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

## టిడిపి ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-నెల్లూరు సిటీ**

నెల్లూరు అభివద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్న నారాయణ సార్‌నే మేము గెలిపించుకుంటామని అడుగడుగునా.. ప్రజలే తమకు భరోసా ఇస్తుండడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 44,46వ డివిజన్‌లలో ఆమె బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. డివిజన్‌కు విచ్చేసిన డాక్టర్ సింధూరకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రతి వ్యాపార దుకాణానికీ, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజల వద్దకు వెళుతున్నప్పుడు విశేష స్పందన వస్తుందన్నారు. నారాయణ వల్ల తాము అన్ని విధాలా లబ్ధి పొందామని ప్రజలు చెబుతున్నారన్నారు. గతంలో తెలియక మోసపోయి తప్పు చేశామన్నారు. ఈ సారి అలాంటి తప్పు మళ్లీ చేయబోమని ప్రజలే అంటున్నారని చెప్పారు. నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో సుమారు 5 వేల కోట్ల నిధులతో అభివద్ధి పనులు చేయించారన్నారు. ఎన్నికలు రావడం వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆగిపోయాయని తెలిపారు. ప్రజాధరణతో త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందరు ఖచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వోద్యోగులపై కేసులు ఎత్తివేయాలి

**ప్రజాశక్తి -నెల్లూరు**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై అనవసరంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎన్‌జిఒఎస్ అసోసియేషన్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఎన్‌జిఒఎస్ అసోసియేషన్ భవనం వద్ద ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు, ఆర్‌టిసి ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చేస్తున్న ఉద్యమం లో అనవసరంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రావాల్సిన న్యాయమైన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన మాట నిల బెట్టుకోకపోవడం దారుణమన్నారు. రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, ఆర్‌టిసి నాయకులు లూక్సన్, పిఎస్ రెడ్డి, టీచర్స్ సంఘ నాయకులు సురేంద్ర రెడ్డి, అశోక్,ఎన్ గిరిధర్, రాజేంద్ర ప్రసాద్, కరుణమ్మ, వరలక్ష్మి, లక్కాకుల పెంచలయ్య, శ్రీనివాసులు, అన్ని శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.